క్లుప్తంగా

స్టడీ మెటీరియల్ అందజేత

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1993–1994 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 64 మంది ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను బుధవారం అందచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తమ్మడపల్లి రజనీకుమార్, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి, అమీర్, శ్యామల వెంకన్న, వద్దిరాజు శ్రీనివాస్, కొలిపాక నారాయణ, రమేష్, ప్రేమ్‌చందర్, రజనీ, సుజాత, రజిత, హెచ్‌ఎం రూపారాణి, పీఈటీ కొమ్ము రాజేందర్ పాల్గొన్నారు.

వీఓఏలకు యూనిఫాం

కేసముద్రం: మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏలకు యూనిఫాంతోపాటు సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు చీరలను సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ నేత చిలువేరు సమ్మయ్యగౌడ్ బుధవారం పంపిణీ చేశారు. ఈ మేరకు 53 మంది వీఓఏలకు ఏక రూప దుస్తులు అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో దన్నసరి సొసైటీ మాజీ చైర్మన్ బండారి వెంకన్న, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు సామల నర్సయ్య, తేరాల భద్రం, వీఓఏల మండల అధ్యక్షురాలు తీగల సునీత, కళావతి, సాంబయ్య, చాగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గూడూరు: క్రీడలతో మానసికోల్లాసం కల్గుతుందని తహసీల్దార్ అశోక్‌కుమార్, సీఐ ఫణిధర్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం శివాజీ యువసేన ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రోజారాణి, ఎస్సై రాణాప్రతాప్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్, డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టి వెంకన్నయాదవ్, కొమ్మాలునాయక్, బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, వంశీకృష్ణ, జన్ను రాజు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం


బానోత్ సక్రు

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని కొమ్ము గూడెం గ్రామానికి చెందిన వృద్ధుడు బానోత్ సక్రు అదృశ్యమవగా ఆయన కుమారుడు వీరన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై దీపికరెడ్డి బుధవారం తెలిపారు. సక్రు 2023సెప్టెంబరు 20వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవటంతో ఫిర్యాదు చేశారు.

చికిత్స పొందుతున్న డ్రైవర్ మృతి

నెల్లికుదురు: చికిత్సపొందుతూ ప్రొక్లెనైర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని బడితండా శివారు సొసైటి తండాలో బుధవారం చోటు చేసకుంది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. సొసైటీ తండాకు చెందిన భూక్య సురేష్ (28) ప్రొక్లెనైర్ డ్రైవర్‌గా పనిచేస్తూ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యాడు. ఈక్రమంలో ఇంటి నిర్మాణానికి అప్పులు చేసి, ఆరోగ్యం సహకరించకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక మనస్థాపానికి గురయ్యాడు. దీంతో ఈ నెల 7న పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భార్య భూక్య కైక ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అయ్యప్ప స్వాముల ఇరుముడి

గార్ల: మండల కేంద్రంలో అయ్యప్పదీక్ష చేపట్టిన మాలాధారులు ఇరుముడులు సమర్పించేందుకు బయలుదేరారు. స్థానిక లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన 41 మంది మాలాధారులు శబరిమలకు తరలివెల్లారు.

ఇద్దరిపై కేసు నమోదు

నెల్లికుదురు: దాడి చేసి గాయపర్చిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇనుగుర్తి మండలంలోని మీత్యతండాకు చెందిన గుగులోతు రవి, లీల తమ ఇంటి ముందున్న రహదారిపై చెట్టు కొమ్మను బుధవారం విరిచేశారు. దీంతో ఆగ్రహించిన అదే తండాకు చెందిన భార్య భర్తలు గుగులోతు వెంకన్న కౌసల్య చెట్టు కొమ్మ విరిచిన రవి, లీలాపై దాడి చేసి గాయపర్చడంతో స్పృహతప్పి పడిపోగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుల కుమారుడు సిద్దు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

తొర్రూరు రూరల్/మరిపెడ/కురవి: గుర్తూరు, మరిపెడ కురవి మండలం నేరడ ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపాళ్లు సునిత, ఎలియట్ ప్రేమ్, అరుణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6, 7, 8, 9, 10 తరగతుల్లో చేర్పించేందుకు ఈనెల 12నుంచి ఫిబ్రవరి 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 7వ తేదీన 6వ తరగతి విద్యార్థులు ఉదయం 10గంటల 12గంటల వరకు, 7 నుంచి 10వ తరగతికి చెందిన విద్యార్థులు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు.

పంటలపై అవగాహన కల్పించాలి

● విప్ రాంచంద్రునాయక్


ఉద్యానవన శాఖ అధికారులతో మాట్లాడుతున్న రాంచంద్రునాయక్

దంతాలపల్లి: గ్రామసభలలో వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ అధికారులు లాభదాయక పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని విప్ రాంచంద్రునాయక్ కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండలంలో రైతులు వేసిన మిరుప పంటలకు వైరస్ సోకిందని పలువురు సర్పంచ్‌లు సభలో తెలిపారు. ఆ విషయంపై స్పందించిన రాంచంద్రునాయక్ రైతులకు లాభదాయక పంటలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలపై భారం పడకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని తెలిపారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉమామల్లారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, సహకార సంఘం చైర్మన్ రాము, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయత, సమానత్వం ముఖ్యం అని ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ అన్నారు. మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అనాథ బాల, బాలికల సానుభూతి(జన్మదిన) వేడుకల కార్యక్రమంలో రాంచంద్రునాయక్ పాల్గొని మాట్లాడారు. చిన్నారులతో కలిసి కేక్ కట్‌చేశారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో రాంచంద్రునాయక్ మాట్లాడారు. కార్యకర్తలు గ్రామాల్లో తిరుగుతూ, ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. నమ్మకంతో ఎన్నుకున్న ప్రజలకు సాధ్యమైనంత వరకు పనులు చేయాలని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బట్టునాయక్, దాట్ల ఎంపీటీసీ సభ్యుడు సతీష్, నాయకులు సాదు లింగారెడ్డి, గురుపాల్‌రెడ్డి, తండ చిన్నరాములు, గునుగంటి కమలాకర్, రాజశేఖర్, హరికృష్ణ, బాలవికాస సభ్యులు లత, సుకన్య, శోభ తదితరులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ కమిటీ ఎన్నిక


వెంకటరత్నం
అధ్యక్షుడు


పెనక వెంకన్న
ప్రధాన కార్యదర్శి

గంగారం: ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ)గంగారం మండల కమిటీని ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నికున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్క యాదగిరి, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాములు తెలిపారు. అధ్యక్షుడిగా సువర్ణపాక వెంకటరత్నం, ఉపాధ్యక్షులుగా పోడుగు సురేష్, ఈసం సురేష్, ప్రధాన కార్యదర్శిగా పెనక వెంకన్న, సహాయ కార్యదర్శిగా సుంచ శ్రీనివాస్, ధనసరి సునీల్, కోశాధికారిగా భూర్క భరత్, సాంస్కృతిక కార్యదర్శిగా సోలం సంతోష్, ప్రచార కార్యదర్శిగా పెనక ఆనంద్, కార్యవర్గ సభ్యులుగా యాప కృష్ణయ్య, క్రాంతికుమార్, పుల్సం సురేష్, తొటి మహేష్, ఈసం వెంకటస్వామి, సువర్ణపాక నరేందర్, వట్టం సుధాకర్, ఈసం పూర్ణచందర్ తదితరులు ఎన్నికయ్యారు.

ప్రతి ఇంటికీ అక్షింతలు చేరుస్తాం


అక్షింతల పంపిణీకి బయల్దేరుతున్న భక్తులు

తొర్రూరు: అయోధ్య అక్షింతలు ప్రతి ఇంకీ చేరుస్తామని అయోధ్య ట్రస్టు సభ్యుడు శివకుమార్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని పలు వార్డుల్లో బుధవారం అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అక్షింతలు పంపిణీచేశారు. దారం కుమారస్వామి, తమ్మెర రామారావు, వెంకటేశ్వర్లు, పల్లె కుమార్, రుద్రదేవ్, జమున పాల్గొన్నారు.

గూడూరు: అయోధ్య శ్రీరామ జన్మభూమి నుంచి వచ్చిన అక్షింతలను బుధవారం రామభక్తులు మండలంలోని ప్రతీ గ్రామంలో గడపగడపకు పంపిణీ చేస్తున్నారు. గూడూరు శివారు కలకత్తండా, కేశ్యతండాలలో పంపిణీ చేశారు. శ్రీనివాస్, కతార్‌సింగ్, రమేష్, సోమన్న, రవి, వెంకన్న పాల్గొన్నారు.

ఆమనగల్‌లో..

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని ఆమనగల్ గ్రామంలో బుధవారం భక్తులు భక్తిశ్రద్ధలతో అయోధ్య రాములవారి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అంజన్న దేవాలయంలో అక్షింతలకు అర్చకులు పూజలు చేసిన అనంతరం పంపిణీ చేశారు. రాయల సుధీర్, సంతోష్, కావటి జనార్దన్, వెంకటేష్, యకన్న, సర్పంచ్ పూజారి మంగమ్మవెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో బుధవారం రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుమార్ మాట్లాడుతూ.. వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్‌వ్యాధులపై జాగ్రతగా ఉండాలని తెలిపారు. ఫార్మసిస్ట్ శ్రీలక్ష్మి, ఏఎన్‌ఎం లావణ్య పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్యాంపు

కురవి: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు బుధవారం ఫిజియోథెరపి క్యాంపు ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి దివ్యాంగ విద్యార్థులు హాజరుకాగా.. డాక్టర్ నిషాంత్ వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిజియోథెరపీ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఆర్పీ వీరేందర్, మంగీలాల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గోదాదేవికి అభిషేకాలు


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కేసముద్రం: అమీనాపురంలోని శ్రీభూనీలా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదారంగనాధుల కల్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం గోదాదేవి విగ్రహానికి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ నెల 14వ తేదీన గోదారంగనాథుల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఓలం మురళీ, అంబటి మహేందర్‌రెడ్డి, ఓలం రాజేశ్వర్‌రావు, దేవేందర్, నర్సయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

తొర్రూరు: ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ముద్రించిన వాల్‌పోస్టర్లను బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అధ్యాపకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, అధ్యాపకులు రమేష్, కుమారస్వామి, సువర్ణ, ఉప్పలయ్య, నర్సయ్య, మల్లయ్య, రాంబ్రహ్మాచారి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: కార్పొరేట్‌కు దీటుగా గురుకులాల్లో అత్యున్నత ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నామని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ గురుకుల పాఠశాలల్లో బుధవారం కరపత్రాలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు ఆవిష్కరించారు.

పెద్దవంగర: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని వడ్డెకొత్తపల్లి హెచ్‌ఎంలు శేషవల్లి, జనార్దన్ పేర్కొన్నారు. బుధవారం మండలలోని విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన (ఓఎస్‌సీ) సర్వేలో భాగంగా బడి బయట పిల్లలను గుర్తించేందుకు మండలంలోని గంట్లకుంట, భంద్రుతండాలో సీఆర్పీలు రమాదేవి, సంతోష్ సర్వే చేపట్టారు. గంట్లకుంట గ్రామంలో ప్రవీణ్, శైలజ విద్యార్థులను బడి బయట పిల్లలుగా గుర్తించి పాఠశాలలో చేర్పించారు. భంద్రుతండాలో గణేష్‌ను 10వ తరగతిలో దూరవిద్యలో అడ్మిషన్ చేయించారు. హెచ్‌ఎం శ్రీనివాస్‌రావు, ఎస్‌ఎంసీ చైర్మన్ సమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమఫలితాల సాధనకు పీఆర్టీయూ కృషి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

మహబూబాబాద్: పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు పీఆర్టీయూ కృషి చేస్తుందని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్లను కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పరమావదిగా, సంక్షేమమే లక్ష్యంగా ఏర్పాటైన సంఘం పీఆర్టీయూ అన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు విద్యావ్యవస్థ పటిష్టానికి తోడ్పాటు అందిస్తామన్నారు. 317జీఓలో ఉపాధ్యాయులకు కలిగిన నష్టాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. 3డీఏలను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, సంఘం రాష్ట్ర బాధ్యులు గీత, మురళీధర్‌స్వామి, ఉమాదేవి, శ్యామలాదేవి, కనుకయ్య, హల్యా నాయక్, వెంకన్న, రామోజీ నాయక్, శంకర్, వెంకట్‌రెడ్డి, సుజాత, చిట్టిబాబు, శేఖర్, అశోక్, వెంకన్న, రమాదేవి, సునీత, నర్సింహరావు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన క్యాలెండర్‌ను బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ ఆవిష్కరించారు.


గార్ల: నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను నోపా నాయకులు, న్యాయవాది జంపాల విశ్వ బుధవారం గార్లలో ఆవిష్కరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనిందర్, ఉపాధ్యక్షుడు దయానంద్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం తెలంగాణా ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌తోపాటు డైరీని కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆంగోత్ లక్ష్మా, డోర్నకల్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం నర్సింహరావు ఆవిష్కరించారు.

నెహ్రూసెంటర్: నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ క్యాలెండర్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి బుధవారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు.

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను బుధవారం మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.

స్వయం పరిపాలన దినోత్సవం


మహబూబాబాద్ అర్బన్: ఉపాధ్యాయులతో విద్యార్థులు

మహబూబాబాద్ అర్బన్: జమాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు.

కొత్తగూడ: మండలంలోని ఎదుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అంబులెన్స్ సకాలంలో చేరుకోవాలి

తొర్రూరు: అత్యవసర పరిస్థితుల్లో బాధితుల నుంచి పిలుపు రాగానే సకాలంలో 108 అంబులెన్స్ చేరుకోవాలని ఈఎంఆర్ఐ జిల్లా ఇన్‌చార్జ్ బత్తిని మహేష్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. వాహనంలోని వైద్య పరికరాలు, రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షతగాత్రులను ఆస్పత్రులకు చేర్చి వారి ప్రాణాలు కాపాడటంలో 108 అంబులెన్స్ పాత్ర ఎనలేనిదన్నారు. సిబ్బందికి వైద్యపరమైన అవగాహన, మానవత్వ లక్షణాలు ఉండాలన్నారు. వైద్య పరికరాలు అంబులెన్స్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది చుక్కల రఘు, గంజి నవీన్ ఉన్నారు.

సంస్కృతికి ప్రతీక రంగవల్లులు

తొర్రూరు: తెలుగు సంస్కృతికి ప్రతీక రంగవల్లులు అని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి అన్నారు. హార్ట్‌ఫుల్నెస్ ధ్యాన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే ముగ్గుల పోటీల కరపత్రాలను బుధవారం డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రతినిధులు ఆవిష్కరించారు.

13న ముగ్గుల పోటీ

నెహ్రూసెంటర్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సీపీఐ, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో ఈ నెల 13న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబలక్ష్మీ, సీపీఐ పట్టణ కార్యదర్శి కుమార్ బుధవారం తెలిపారు. 98664 79666, 96660 38001, 99593 43360 నంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు.

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణలో ఈ నెల 13న ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు వాకర్స్ అధ్యక్షుడు మల్లయ్య, శంభయ్య బుధవారం తెలిపారు. 83412 01119 ద్వారా సంప్రదించాలన్నారు.

పేదలకు చీరలు, దుప్పట్ల పంపిణీ

కేసముద్రం: మండలంలోని సబ్‌స్టేషన్ తండా జీపీకేపీఎం చర్చిలో పలువురు నిరుపేద మహిళలకు చీరలు, దుప్పట్లను బుధవారం పీడీఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పీడీఎస్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు బనిశెట్టి విజయ, వెంకటేష్, రెవరెండ్ డాక్టర్ ఆర్ పాల్‌రాజ్, పాస్టర్ పృథ్వీరాజ్, సునీత పాల్గొన్నారు.

తండాలో మెడికల్ క్యాంపు

కురవి: సూదనపల్లి శివారు బీబీనాయక్ తండా గ్రామంలో బుధవారం మెడికల్ క్యాంపుతోపాటు ఈజీఎస్ గ్రామ సభ, వికసిత్ భారత్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ శ్రీను, మహబూబాబాద్ ఎస్‌బీఐ మేనేజర్ రవి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలతో ప్రజలకు లబ్ధి

గార్ల: కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన పలు పథకాలతో లబ్ధి చేకూరుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా గార్ల, పెద్దకిష్టాపురం, చిన్న కిష్టాపురం గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ఉపయోగంపై ఆయన అవగాహన కల్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు జస్వంత్ ఠాగూర్, నాయకులు శ్రీను, బుచ్చిబాబు, భిక్షపతి, వీరస్వామి, వెంకన్న పాల్గొన్నారు.

యువకుడిపై అత్యాచారం కేసు

డోర్నకల్: వివాహం చేసుకుంటానని నమ్మించి ఓ యువతిని మోసం చేసిన యువకుడిపై అత్యాచార సెక్షన్లపై కేసు నమోదైంది. డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. రాజుతండాకు చెందిన బాదావత్ రాజు ఇరువై ఏళ్ల యువతిని వివాహం చేసుకుంటానని చెప్పి శారీరకంగా దగ్గరయ్యాడు. అనంతరం తన అక్క రాజేశ్వరి సహకారంతో వివాహానికి నిరాకరించాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజు, రాజేశ్వరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రెడ్యానాయక్‌ను విమర్శించడం సరికాదు..

చిన్నగూడూరు: డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను విమర్శించే స్థాయి జెడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డికి లేదని మండల పార్టీ యూత్ అధ్యక్షుడు దుండి మురళి అన్నారు. ఇటీవల జెడ్పీటీసీ, మాజీ ఎమ్మెల్యే రెడ్యాపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ మారాలనుకుంటే మారు.. కానీ మా నాయకుడిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదన్నారు. అవకాశవాదిగా అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు మరొకలా మాట్లాడే మీకు రెడ్యాను విమర్శించే స్థాయి లేదని పేర్కొన్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాగంటి శ్రీను, యాకూబ్‌రెడ్డి, ప్రసాద్, అనిల్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలి

కొత్తగూడ: ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలని వేలుబెల్లి సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి అన్నారు. గ్రామంలో బుధవారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఇండియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ భద్రయ్య, నాయకులు యాప సీతయ్య, నవీన్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివి లక్ష్యాలు సాధించాలి

డోర్నకల్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి లక్ష్యాలను సాధించాలని డోర్నకల్ ఎస్సై ఝాన్సీ సూచించారు. జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం సైబర్ నేరాలపై నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. సైబర్ నేరాలపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కష్టపడి చదవాలని చెప్పారు. హెచ్‌ఎం నర్సింహరావు పాల్గొన్నారు.

'చార్మినార్' ఘటనలో మానుకోటవాసులు



తీవ్రగాయాలైన ఇబ్రహీం, యాకూబ్

మహబూబాబాద్ రూరల్ : హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యాకూబ్ పాషా ఉన్నారు. ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో వారు గాయపడగా.. చికిత్స నిమిత్తం రైల్వే, పోలీస్ అధికారులు, సిబ్బంది రైల్వే ఆస్పత్రికి తరలించారు.

జాతీయ స్థాయిక్రీడల్లో దాట్ల విద్యార్థి

దంతాలపల్లి: మండలం దాట్ల గ్రామం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి తిరుమలేష్ పాట్నాలో ఈనెల 3 నుంచి 6 వరకు నిర్వహించిన సెపక్‌తక్ర క్రీడల్లో తృతీయ స్థానంలో నిలిచాడని ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య బుధవారం తెలిపారు. విద్యార్థి తిరుమలేష్‌తోపాటు, పీఈటీ ప్రభాకర్‌ను సర్పంచ్ కొమ్మినేని రవీందర్ సన్మానించారు. విజయ్‌కుమార్, రమేష్, స్వప్న, మంజుశ్రీ, సరిత, మాధవి పాల్గొన్నారు.

దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తి


కంప్యూటరీకరణను పరిశీలిస్తున్న కమిషనర్

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తయినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని 15వార్డుల్లో స్వీకరించిన 4,965 దరఖాస్తులను కంప్యూటరీకరించినట్లు తెలిపారు.

తల్లికి తలకొరివి పెట్టిన కుమార్తె

నెహ్రూసెంటర్: తల్లికి కుమార్తె తలకొరివి పెట్టిన సంఘటన జిల్లా కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. వెంకటేశ్వర బజారుకు చెందిన రచ్చ సోమమ్మ మృతి చెందగా తన కుమార్తె సిద్ధి లీలావతి తలకొరివి పెట్టింది.

సంక్రాంతి సంబురాలు

దంతాలపల్లి: సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని అక్షర పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యాకేష్ మాట్లాడుతూ.. తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలు చాటిచెప్పేది సంక్రాంతి పండుగా అన్నారు. రఘునారాయణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి



మాట్లాడుతున్న ఎల్లమ్మ

డోర్నకల్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చంటి పిల్లలకు మెరుగైన సేవలందించాలని ఐసీడీఎస్ డోర్నకల్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఎల్లమ్మ సూచించారు. డోర్నకల్ ప్రాజెక్ట్ పరిధిలోని 31 మినీ కేంద్రాలు అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ కావడంతో బుధవారం అప్‌గ్రేడ్ కేంద్రాల కార్యకర్తలు ప్రాజెక్ట్ కార్యాలయంలో సీడీపీఓను కలిశారు. జిల్లా మినీ అంగన్‌వాడీ కార్యకర్తల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివమ్మ ఆధ్వర్యంలో సీడీపీఓ కేక్ కట్ చేసి అంగన్‌వాడీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో శివమ్మతోపాటు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కె.రోజా, సీత, సునిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత సదస్సు

మహబూబాబాద్ రూరల్ : మానుకోట డబ్ల్యూడీసీసీ బ్యాంక్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నాబార్డ్ ఆదేశాల మేరకు మండలంలోని పర్వతగిరిలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డబ్ల్యూడీసీసీ బ్యాంకు మానుకోట బ్రాంచ్ నోడల్ అధికారి రజిత మాట్లాడుతూ.. పీఎంజేజేబీవై, పీఎంఎస్.బీవై ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారుల కోసం అమలులోకి తెచ్చారన్నారు. బ్యాంకులో లాకర్ సదుపాయం, రికరింగ్ డిపాజిట్, ఫిక్స్‌డ్ డిపాజిట్, ఇతర పథకాలు ఉన్నాయన్నారు. డిపాజిట్లపై అన్ని బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీ రేటు ఇస్తారని, విద్యార్థులు, మహిళా సంఘాలు, గృహ రుణాలు, ఎల్.టీ రుణాలు, మార్టిగేజ్ రుణాలు ఇస్తారన్నారు. మధుసూదన్, సందీప్ కుమార్, ప్రమోద్, సుమలత పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి


మరిపెడలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

మరిపెడ: గ్రామీణ స్థాయిలో సీపీఐని బలోపేతం చేయాలని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లా సుధాకర్‌రెడ్డి కోరారు. మరిపెడ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీని విస్తరించేందుకు నాయకులు ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన పేదలకు అందేలా సీపీఐ నాయకత్వం పనిచేసి ప్రజలకు చేరువ కావాలని సూచించారు. రైతుబంధు నగదును రైతుల ఖాతాలో త్వరగా వేయాలని, రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సీపీఐ వీరోచిత పోరాటాల ఘన చరిత్రను ప్రచారం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, మాల్లెపాక యాకన్న, పోలేపాక వెంకన్న, నారాయణ, అంజి, రమేష్ పాల్గొన్నారు.